# అయ్యో పత్రిక నడిపాను

పహిలా పచ్చీస్‌లోవున్న యువతీ యువకుల్ని చూసి, కుటుంబంగారు కూచోమని మర్యాద చేశారు, వారి వేషభాషలు అధునాతనంగా వున్నాయిగానీ, ముఖాలుమాత్రం ప్రపంచాను భవం లేనివిలాగా తోచాయి కుటుంబం గారికి. పురకలువేసే మనసును తెలియజెప్పేవారి మాటలువిని ఆనందించాడు. కుటుంబీకులతో, వారు తెచ్చే క్లిష్ట సమస్యలతో సతమతమౌతు న్నా, కుటుంబం వారెప్పుడూ నవ్వుతూనే మాట్లాడుతారు. కసియెరగరు, ముఖం చిట్లించరు, వెక్కిరింత అసలేలేదు.

మీరంతా యేమేం చదివారు? నాతోయేం పని బడింది, అప్పాయింట్ మెంట్ పెట్టుకుని మరీవచ్చారు. సంతోషం

నేను జర్నలిజమ్ తీసుకుని డిగ్రీ తెచ్చుకున్నానండి, అన్నాడు జగన్మోహన్.

నేను లాంగ్వేజస్ తీసుకుని యెమ్మే తెచ్చుకున్నానండీ సుందరి లేచినిలబడి చెప్పి కూచున్నది.

నాది లైబ్రరీ సైన్స్ అన్నాడు గౌతమ్.
నాది పాలిటిక్స్, సార్ జనార్ధనం అన్నాడు.
నేను ఫార్మసీ, పుండరీక్ అన్నాడు.

నేను హిందీ భాషాప్రవీణ అయి రిసెర్చ్ చేస్తున్నానండీ సీతాపతి అన్నాడు.

నేను తెలుగులో డాక్టరేట్ తెచ్చుకున్నానండీ శంకరం లేచి నిలబడి చెప్పి కూచున్నాడు,

బాగున్నై డిగ్రీలు మీ కందరికీ పత్రిక స్థాపించాలనీ, నడపాలనీ యెవరు పురెక్కించారు? నన్ను సంప్రదించమని యెవరు చెప్పారు, ఇంకా సమర్థులున్నారే?

యెవరూ చెప్పలేదండి. ఉద్యోగా లొచ్చేలోపల, టైమ్ వేస్టుచేకోరాదని, సెల్ఫ్ యెంప్లాయ్‌మెంట్ స్కీమ్ కింద, డబ్బు శాంక్షన్ చేయించుకుని, దానిని సద్వినియోగపరచాలని అనుకున్నామండి, మంచిసారస్వతం, ఒరిజినల్ రైటింగ్ పాఠకులకు అందజేయాలని ఆశిస్తున్నాము. చొరవగా ముందు కొచ్చి నిలబడి చెప్పాడు జగన్మోహన్, మళ్ళా వెళ్లి కూచున్నాడు.

రావుగారు చిరునవ్వు చిందించారు.

ఐడియా బాగున్నది, దినపత్రికా? వారపత్రికా? మంత్లీయా? క్వార్టర్లీయా? అడుగుతూనే ఆలోచనలోపడ్డారాయన స్టూడెంట్సు నవ్వారు.

దినపత్రిక నడపగలమండీ? మాలోయెవరివద్దా తగినంత డబ్బేలేదసలు వారపత్రికతోనే మొదలు పెట్టి, ప్రయత్నిద్దామని చూస్తున్నాము అన్నాడు గౌతమ్.

అంతవరకు సజావుగానే వెళ్లింది ఆశయం. నాదగ్గరకే యెందుకొచ్చారు? నేనుమీకేవిధంగా పాయపడగలను నేనుగూడా డబ్బులేని వాడినే, యెదోరచయితను. అంతే మళ్లా పిల్లల ముఖాలు పరిశీలించారాయన.

సుందరిలేచింది. మీరు సంపాదకవర్గంలోవుండేవారు మీకు రచయితలూ రచయిత్రులూ తెలిసివుండాలి పత్రికకు మంచిపేరు

రావాలంటే మంచిస్టాండర్డ్ వున్నవారి రచనలే, పేరుతెచ్చు కున్నవారి రచనలేవేయాలి. ఎన్నిపేజీలుండాలి, అట్టమీద బొమ్మాయేదివేయాలి ప్రకటనలు సంపాయించటమెలా? యెవ రిస్తారు? పత్రికలోని అంశాలు మాకు తెలియవు మీరు సలహా యిస్తారని వచ్చాము అనికూచుంది.

తాపీగా విని, రావుగారడిగారు.

సలహాలివ్వటానికి నాకేమభ్యంతర లేదు ఉచితంగా యిస్తాను పోతే సంపాదకుడుగా నేనుండాలా?

మీయిష్టం వుంటానంటే సంతోషమే. లేకపోతే మాలో సంపాకీదయం వ్రాయగలవారున్నారు యెంతవ్రాయాలీ తెలి యదు.

మీలో, కథలూ కార్టూన్లూ, నవలలూ, నాటకాలూ, గేయాలూ, ఫిక్షన్లూ, అనుకరణలూ, అనుసరణలూ, వచనకవిత శవసాహిత్యం, థ్రిల్లర్, పజిల్స్ తయారుచేయటం, రెవ్యూ వ్రాసేవారూ, స్టిల్స్ తేగలవారూ నున్నారా? అటువంటి వాళ్లు కావాలా? ఇల్లు మొదలు పెట్టబోయే ముందు, యెంతడబ్బు న్నదీ" గోడలు లేవదీయగలరా? అని తెలుసుకుంటున్నట్టు అడిగారు.

అంతసత్తా లేదుగానండీ, స్కూల్ మాగజైన్, కాలేజి మాగజైన్ రన్‌చేస్తూ, గీతాలూ, పజిల్సు, చిత్రాలు. వచన గేయాలూ వ్రాసినవారున్నారు, కాని మొదటినించే మావి వేసు కోము. మీరు పేర్లుచెప్పండి మేము తెస్తాము.

మీలో డబ్బెవరు పోగుచేస్తారూ?

నేనండి అన్నాడు పీతావతి

పేపల్ కోటా?

'నేనండి,'

డిస్ట్రిబ్యూ చేయగలవారెవరు?

"నేనండి.

'సంపాదకీయం వ్రాయండి నేను దిద్దిపెడతా తాంబూలాలు పుచ్చుకున్నతరహాలో అనుమతించారురావుగారు.

"మీరేట్ చెప్పండి. కామర్స్ చదివిన అబ్బాయిఅన్నాడు

రావుగారు నవ్వారు. 'నాకా? నాకురేటేమిటి? కొత్త తరంతో కలిసి పనిచేయుటమే జీతం నాకు, పేర్లూ అడ్రసులూ యిస్తాను. కథలూ, నవలా ఒకసీరియల్. ఒకబొమ్మలకథా, చిత్రసీమా, వ్రిమదావనం, పిట్టకథ, పజిల్, వ్యాఖ్య ఒకటి, యిదిమీకు తెలుసా? మెదడుకుమేత మరుపురాని మనీషి, అలా వేసి మొదట ధర తక్కువగా తోచాలి. అలానిర్ణయించాలి యివాళికిహ సభచాలిద్దాం అన్నారాయన.

ఉగాదికి 'మణిప్రవాళం అనే వారపత్రిక విడుదలై, సర్క్యులేట్ అయింది ఒకసినీతార ముఖచిత్రం, ఉగాది శుభాకాంక్షలు చెపుతూగేయమూ. సీరియల్ మొదలైంది. కలంస్నేహితులు తారతో ఇంటర్వ్యూ. బాగానే అమ్ముడు పోయింది.

రెండోవుగాదికి, రాజపోషకులూ, ప్రచురణకర్తలూ అంది పత్రిక ఒళ్లు చేసింది యువతరంగాదూ సంతోషించారు. ఎక్కువపత్రికలు అమ్మిన అబ్బాయికి, పొద్దున కాఫీ యిడ్లీ

మధ్యాన్న భోజనం యేర్పాటు చేశారు యేజన్సీ తీసుకున్న వారికి పదిపత్రికలు ఉచితం లైబ్రరీలకీ, స్టేషన్లో అమ్మే వారికీ యిచ్చివచ్చారు. చందాదారులని తెచ్చుకున్నారు.

'మీ వ్యాసాలూ, రచనలు పంపగోరెదము మాకునచ్చిన వాటిని ప్రచురించెదము పారితోషికమివ్వబడును. రచనలు తిరిగి పంపగోరువారు స్టాంపులు జతపరిచి పంపవలెను" అని పత్రికా ముఖంగా తెలిపారు. నవలికలమణిమాల, దీపావళికి కథానికల పోటీ, ఉగాదికి నవలాపోటీఅలాయేర్పాటు చేశారు ప్రశ్నావళి ఉత్తమ ప్రశ్నకు నూరురూపాయిలు బహుమానం పోటీలో నెగ్గిన రచనకు టేబిల్‌ఫాన్ పారితోషికం కథానికలో నెగ్గినవారికి ఎలక్ట్రిక్ స్టౌ మంచి కార్టూన్‌కి రిస్టువాచ్, హెచ్‌యు కుటిది వారఫలాలు వేయసాగారు దేశనాయకులఛలోక్తులు చిట్కా వైద్యం వధువుకావలెను పోస్టుబాక్సు నెంబ

"మణిప్రవాళానికి నాలుగోయేడు వచ్చింది పేపర్ కోటా తగ్గిపోయి, ఖాయిలాపట్టినట్టు సన్నగా అయింది మందివ్వ స్తున్నట్టు పత్రికకోలుకోవాలని, అనుకరణలూ, అనుసరణలూ యితరప్రాంతీయభాషలోని నవల ఒకటి భాషాంతరీకణ చేసి సదీవేశారు లాభాలు కనబడాలేదు. పత్రిక నడుస్తున్న దెలాగో.

పత్రిక అయిదోయేట నష్టం యెదుర్కొని అప్పాల పాలైంది. ఆరంభశూరులు చల్లగా జారుకున్నారు. మిగిలిన వారు మొహాలు వాడి, చేతులు వేలాడేసుకుని, సమర్థుడైన రాక్షస మహామంత్రి నిచూడబోయిన నవనందులాలాగా, రావు గార్ని చూడవెళ్లారు.

ఆయన వారిని కూచోమని, స్వీట్ టీ యిప్పించి, సింప థైజ్ చేశారు. చల్లనిమాటలతో స్ఫూర్తి కలిగించారు. చెప్పింది తలవూపుతూ విన్నారు. పత్రిక నష్టం యెదుర్కున్న కారణాలు ముళ్లులాగేసినట్టు లాగారు. నవ్వు వచ్చిందాయనకు, మానసికంగా పసివారు. వాళ్లంతా. వ్యాపారసరళి కొత్తగా పాటించలేదు. లౌక్యం అసనే వాడలేదు. ముక్కుకు సూటిగా వెళ్లారని తేలింది.

"సంపాదక వర్గం, కోశాధికారి యేరీ? అనడిగారు

"రాంబాబు జబ్బు పడ్డాడండీ. నర్సింగ్ హూమ్‌లో వున్నాడు. శాంతికీ, సుందరికీ వాళ్లవాళ్ళు పెళ్లి నిశ్చయం చేశారు వాళ్లిహ రారేమో. గౌతమ్‌కి మంచిజాబ్ వచ్చింది. రిజైన్ చేశాడు. జగన్మోహన్ విదేశం వెళ్లాడు పరీక్ష వ్రాయాలిట. యే కరువు పెట్టారు.

అది సరే గానీ, చివరికి, పత్రికలో అన్ని అచ్చుతప్పులు అక్షరాలు కనబడవు, తలకిందులుగా అట్టబొమ్మ! వేస్తే పత్రికఅమ్ముడుపోతుందా? నవ్వుతూ తప్పుచూపించారు. మరీ నిరాశపడి పోయారామాటకి.

జీతం తీసుకుంటున్న ప్రూఫ్ రీడర్ సోమూ, స్వంతనలకి సాపురాస్తూ టైమ్‌లేక ప్రూఫ్ దిద్దలే అన్నాడండీ."

నలుగురొక్కసారిగా లేచి నిలబడ్డారు చేతులాడిస్తు అన్నారు. పత్రిక ఆపేస్తామండీ. యెక్కడనుంచి, వేలకువేలు తెచ్చి అద కొగలం పత్రికనీ, భూమితనఖా పెట్టి తెద్దామన్నా భూములు లేవండీ.

కూచోండి, ముందు ఛ. ఛ. అదేమన్నమాట ఆరంభిం పరు నీచమానవులు అన్నాడు భర్తృహరి మీరంతా చప్పబడి పోయారు. ఒడుకు రక్తమంతా చల్లగా అయిపోయింది. మీరంతా ప్రజ్ఞానిధులు కావాలని నా ఆశయం. పత్రికను కొన్నాళ్లు నేను నడుపుతాను. మీరంతా నేను చెప్పినట్టు వినాలి.

మళ్ళావుత్సాహ మొచ్చింది వాడికి అంతానిలబడి ముక్త కంఠంతో అన్నారు. అంతకంటేనా! తప్పకుండావింటాము. మీరునడవటం మాకు సమ్మతమే.

3

కుటుంబంగారి చేయిచలవవల్లా, మంచి మనసువల్లా, సమర్థతవల్లా యెస్సెట్సున్న వారు, పత్రిక నడపటంలో భాగ స్వాములైనారు, రచయితలూ, రచయిత్రులూ, కవులూ, పండితులూ చేయూతయిచ్చారు, సైడ్‌బిజినెస్ గూడారన్ జేయాలని ప్రోత్సాహమిచ్చారు రావుగారు. పిండి మరరన్ అవు తోంది, మోడరన్ ఎక్విప్‌మెంట్. స్త్రీలచే నడవబడే ఫాన్సీ స్టోర్సు. నాట్యరవళి అనే చిన్నబల్లాధాని మీద నాట్యం చేస్తున్న బాలికబొమ్మా ఆకర్షించింది నెలకి పదిరూపాయలే రుసుము వర్కింగ్ వుమన్ కోసం నడుపుతున్నారు. వియోక్లబ్ స్థాపించారు దాంటోనే నర్సరీస్కూల్ నడుస్తున్నది. కుట్టు నేర్పబడును, వాయిదాల పద్ధతి మీద వెలచెల్లించే పద్ధతిమీద కుట్టు మిషను అమ్మబడుతున్నది. గీతాక్లాసెస్, యోగా క్లాసెస్ గంటకు ముప్పైరూపాయలు రుసుము డ్రైవింగ్ నేర్ప బడును. నెలకి నూరు రుసుము అలంకరణ చేసుకోండి అందంగావుండండి విగ్గులమర్చబడును. బట్టతలతో బాధ

యేలః అనేపార్సర్ నడుస్తున్నది. వీరందరికీ సాహిత్యసేవతో సంబంధమున్నది.

వేణీళ్లకు చన్నీళ్లు తోడు కాగా, పత్రికతెచ్చుకునే డబ్బూ బిజినెస్ యిచ్చే డబ్బూకలిపి పత్రికమళ్లా రోడ్డెక్కి పరుగెత్తింది. అప్పులంటే తీర్పుగలిగింది.

నూతన పంథా అని టైటిల్సుమారినై బొమ్మలు మారినై కులాంతరవివాహాలు చేసుకున్నవారి చిత్రాలుపడినై ప్రేమ వివాహాలు పడినై, టెస్ట్‌ట్యూబ్ బేబీస్, వారు యెల్లావృద్ధి అవుతున్నదీ, పిల్లలు కలిగేందుకు శస్త్రచికిత్సచేయించుకున్న స్త్రీ అనుభవాలు నేయీ,పాలపిండి జ్యూయలర్సు డీలు వచ్చాయి.

మీటింగ్ పెట్టుకుని, మరీ క్రిటిసైజ్ చేయకుండా యెడిటోరియల్ వ్రాయాలని, యితర దినపత్రిక సంపాదకీయం చదివి గుర్తుంచుకుని అలా సున్నితంగా వ్రాయాలనీ తీర్మానం చేశారు సంపాదకవర్గం చురుకైన కరెస్పాండెంట్సని నియమించారు తాజావార్తలు సినీతారల జీవితాలలోని రసవత్తర ఘట్టాలూ పంపించమన్నారు.

జబ్బువెనకబట్టి. ఆరోగ్యంచేకూరుతున్నట్టు పత్రిక ప్రగతి పథంవేపు నడుస్తుడంగా కొత్తరకం ఆపదపచ్చింది.

ఒకగంభ్రాగొండి అమ్మాయి పత్రికా ఆఫీసులోకి చొరవగా వచ్చింది, చనవిచ్చారుగదా అని అసభ్యంగా మాట్లాడింది వితండ వాదన చేసింది.

అదొక కొత్తరకం హిస్టీరియా అని సంపాదకవర్గం అనం ది.చారు ఆమెఫీలింగ్,ని హర్ట్‌చేయలేదు. తాము నొచ్చు కోలేదు.

మీనవల ప్రచురించలేదనేనా యిలతరభస? ఇదుగో కొన్ని నవలలు బాగున్నని, తిప్పివంపేకన్న పబ్లిష్ చేస్తే బావుంటుందని ఆలోచిస్తునాము. కమిటీవారు పేజీకెంతివ్వాలీ అని తీర్మానం చేయాలి, అదీ ఆలస్యానికి కారణం. తీర్మానం కాగానే అన్నీ ప్రెస్‌కి వెళ్తే మొదటి పారితోషికంమీది మీ నవల కంటెం పొరరీగావున్నది, సస్పెన్సూవున్నది. థ్రిల్లర్ లాగానూ వున్నది, తీయని మాటలు వినిపించారు, ఫార్మల్‌గా డ్రింకుయిప్పించారు.

ఆ అమ్మాయి కొంత చల్లబడినా, వుకోషం పూర్తిగా అణిగి పోలేదు ఒళ్లంతా కదిలించుకుంటూ చేతులాడిస్తూ మొహం చిటిస్తూ అడిగింది.

ట్రాన్స్ లేషన్స్ వేసుకోము అని తిప్పివంపేస్తూ, ఇంగ్లీషు అమెరికన్, ఇటాలియన్ తారల జీవితాలూ, సలహాలూ యెలా వేస్తున్నారు. అవితెలుగువారివా? తెలుగు పేర్లా, దేశీరచనలా? ఒరిజినల్సా, తెలుగు జీవితాలా?

తక్కిన సంపాదకులు జవాబివ్వలేక మౌనంగా చూస్తూ, వుండి పోయారు కుటుంబంగారు సమయానికాదుకున్నారు.

యెవరు వంపారూ? యెవరివిశామూ? యెప్పుడువేశామూ ,అని అయోమయంగా అందర్నీ చూచారు.

పోనీవేశామే అనుకుందాము2 అవి స్వీయరచనలనీ, అనుకరణ, అనుసరణా కాదనీ దాంతో, సంతకం చేయబడిన కాగితం జ:పరిచి పంపుతారు, మీకుతెలియదేమో వారి రచన లకు వారే బాధ్యులు అయినా మీరింత తెలివిగలవారైవిండీ, చారవగలవ్వారైయుండీ నిగ్గదీస్తున్నారంటే యేమనుకోవాలీ, అడ9సుయిస్తాముా వారినే మీట్కండి కార్యశూరత లోపిస్తు న్నది మీలో అని అటించారు.

'అందరి చుట్టూ తిరగమ:టున్నారు. అని అంటుంటే గొంతువణికి కళ్లుతడి అయినై.

యెవరిచుట్టూ తిరగనిదే వస్తువుతాయా, ముక్కు ముసుకు జపిస్తేయింకేమైనా వస్తుందేమోగానీ వస్తువమా[తం నెరవేరతా యనుకోను. అని సలహాదారులాగా చూచారు,

నోరుమూతబడలేదా అమ్మాయికి.

ఉత్తమ[పశ్నకి వందరూపాయలు యిస్తున్నారు రంగా వేసినది చచ్చు ప9శ్న, నాతోపాటు పన్నెండు మంది అన్నా రామాట రంగా నాబాబాయి కొడుకే, వాడొక్కసారీ తిన్నగా పానుా లేదు. ప9తిసారీ పిలకబట్టుకు పైకిలాగాల్సిందే. యీాస డించింది

'అలాగ! మీబాబాయి యేంచేస్తున్నారు?"

"మెడికల్హాల్ నడుపుతున్నాడు. యెందుకూ?"

'చెప్తా. వకటే తొందరా? వ్యాపారంబాగుందా?'

"బాగుంది, బాగుండక పోతే, పైన్షాపు గుడా ఓపెన్ చేస్తాడాబాబాయీ? దీర్ఘంతీసింది.

రావుగారు నవ్వుతూ చూశారు.

'ఇంకేం' ఫిక్షన్ అర్థంగావటంలేదూ? బిజినెస్ యింప్రూవ్ చేసుకోటమెలాగో తెలిసి నాయనకి, కొడుకు చదువు గూడా బిజినెస్‌లాగే తోచింది. కొడుకుమీద ఇన్‌వెస్ట్ చేశాడన్న మాట కొడుకు ప్రైజ్ కొట్టి లాభం చూపించాడు. మీబాబాయికి లైఫే బిజినెస్‌లాగా కనబడివుండాలి.

ఆ అమ్మాయికి అర్థమైనట్టేవున్నది. సందేహనివృత్తికోసం అడిగింది.

అయితే సాహిత్య సేవగూడా బిజినెస్ లాగానేచేసి మంచి సాహిత్యం పడకుండా గొంతుపిసికి చంపేస్తున్నారా? మీ ఆశయాలు అవికావనే సంపాదకీయంలో వ్రాశారు.

నేను దేనిగొంతూ పిసకటంలేదు. మీరే సభ్యతను కూనీ చేస్తున్నారు. లాప్రాక్టీస్ చేయుటమూ, భోగంవృత్తిలాంటి దేవని మహాత్ముడంటే, యేకీభవించినవాళ్లు ప్రాక్టీస్‌వదిలేశారు. బాపూతో యేకీభవించక, లైఫ్ అనేది ఒకటున్నది, దాన్ని నడపాలని తలచినవాళ్లు ప్రాక్టీస్‌కు తిలోదకాలివ్వలేదు, ప్రాక్టీస్ చేస్తునే గౌరవం సంపాయించుకున్నారు, సాహిత్యసేవా చాలా మందికి తిండిపెడుతున్నది.

"అవును అంటూ తలూపి వెళ్లిపోయిందా అమ్మాయి."

4

మబీ ప్రవాళం గతుకుల రోడ్డు మీదనడిచి, యెద్దుబండి అందగానే దాంట్లో యెక్కింది. రెండుగాడి పున్నమట్టి రోడ్డు

మీద, కంకరరోడ్డుమీదా వెళ్లిండి. జట్కా అందగానే యెందు బండి వదిలిజట్కాలో యెక్కింది. అప్పుడు కారుకున్నది. తారు రోడ్డుమీద ఝూమ్మని పోతున్నాడు, కారు కారురిపేర్లకి తట్టు కుంటున్నది. అరసం, విరసం, సర సరసం రచయితలు ఆద రించారు. దిగంబర రచయితలు ముద్దుచేశారు.

అప్పుడు విడిపత్రిక కొన్నవారికి, లక్సుసోపు అందు తుంది. యేజంట్సుకి రాయితీయిస్తారు లోన్సు యిస్తారు.

పత్రిక ఆఫీసుముసుపు మారుమూల సందులోయిరుకు రూమ్‌లోవుండేది, మెయిన్ రోడ్డుమీద మేడమీద గాలీ వెల్తురూ వచ్చే గదిలో వున్నది. పక్కనే మరొకగది. దానికిబోర్డుకట్టారు 'ఇచ్చట పోలారాయిడ్ ఫోటోలు తీయబడును. ప్రింట్సు అప్పుడే యివ్వబడును. అందమైన వరండాకి అద్దాల తలుపులు ఇద్దరుయువతులు షోకేసెస్‌లో బొమ్మల్లాగావున్నా. ఒకామె టక టకా టైపు చేస్తున్నది. రెండవ ఆమె ప్లగ్గులు గుచ్చుతూ ఫోన్ కనెక్టు చేస్తున్నది, చెవిదగ్గర రిసీవరూ ఆఫీస్‌కి కుడి వేపు మరోగది. లోపల అద్దాలబీరువాలూ వాటిలో డ్రైక్లీనింగ్ చేసిన, చీరలూ, దుస్తులూ, బ్లౌజులు, పట్టువీ, తక్కినవీ కాన వస్తాయి. న్యోలైట్ అనేబల్ల వాకిలి మీద అమర్చారు.

పత్రికా స్థాపకులు, మిల్క్‌బార్, స్వీట్‌స్టాల్, బ్యూటీ పార్లర్ రన్‌చేయాలనే వుద్దేశంతో, అదేబిల్డింగ్‌లో గదులుఖాళీ కాబోతున్నాయని విని అడ్వాన్సు యిల్చారు.

మణిప్రవాళానికి బాల్యం వదిలింది, యౌవనం వస్తు న్నది. ఒళ్ళుచేస్తున్నది. దాన్ని నిరాదరించి వెళ్లినవారు పశ్చాతాప పడుతూవచ్చారు.

'బుద్ధితక్కువపనిచేశాం గురూజీ,' అని రావుగారి కాళ్లు పట్టుకున్నారు, "పత్రిక విదేశాలు చూపేందుకు సాయపడుతాము." అనినవ్వారు.

జనరల్ న్రాలెడ్డి సంపాయించి వారినిచూసి కుటుంబంగారు సంతోషించారు.

ఇంకమీరు పత్రికబాధ్యతలు తీసుకుని, నాకు విశ్రాంతి యివ్వచ్చు. కన్సల్టేషన్ కావాలంటే అందుబాటులోనే వుంటాను. అని పంపించారు.

ఒక శుభదినాన 'మణిప్రవాళం' పుట్టినరోజు పండగ యేర్పాటయింది. జన్మదిన సంచిక బొద్దుగా ముద్దుగా, వర్ణ చిత్రాలతో, స్కెచెస్‌తో, గొప్పరచయితల రచనలతో ఆర్టికల్‌తో యెడీలతో తయారైంది.

ఆహూతులలో ఒకశాస్త్రిగారున్నారు. చల్లగామాట్లాడుతూ సంపాదకవర్గంలో వున్న యువకుని వక్కన చేరారు.

ఆ పేరు పెట్టారేం పత్రికకు? అనడిగారు.

అన్నిరకాలరచనలు పడతాయని అర్థంవచ్చేందుకు

మీలోచాలామంది మొదటి ఆశ్రమంలోనే వున్నారు. వచ్చే సంబంధాలు నచ్చకనా? మీరు ఆశిస్తున్నది రాకనా?

పార్టీ మొదలైంది కాగితపు పేట్లలో వుంచి తీపి కారం, యిస్తున్నారు చిన్నస్క్రీన్ మీద విశ్వేశ్వరయ్యగారి జీవితం చిత్రం డాక్యుమెంటరీ చూపుతున్నారు.

పిల్లలు పుట్టి, నిరుద్యోగసమస్య పెళ్ళిసమస్యా పెద్దది చేస్తారని మొదటి ఆశ్రమంలోనే వున్నాం మేము నిలదొక్కు కునేప్పటికే సహనానికి రపిడీ వచ్చింది.
బోనీ వరుడు కావలెను. వధువు కావలెను పోస్టబాక్స్ నంబర్ అని వేయరాదు.

'కాలమ్‌కి డబ్బు యిచ్చే వారుండద్దూ ?"

ఓహూ! అలాగా మొదటనేనిస్తా యెంతయివ్వాలి.

అటువంటి యెడికి మరోపేజీ జతపరచాలండీ, ఒకేపత్రిలో వేయంగా అన్నిపత్రులలోపడాలి ఒకశాగితం ఒకకాలం కొద్దే అర్థంకాలేదూ అన్నట్టుచూశాడు.

తెలిసిందిలే ఒకపేజీకేటాయించేందుకు కావాల్సినకావలెను ఆనేవి నేనిప్పిస్తా పిల్లకి కట్నంయిచ్చుకోవాలిగా అని తమా షాగా నవ్వాడా శాస్త్రిగారు.

రావుగారు నవ్వుతూ వారి సంభాషణ వింటూనేవున్నారు. మరోపక్కకుర్చీలో అశోక్ అనే సంపాదకుడు రుమాలాలో చుట్టిన ఒక కట్టతెచ్చాడు. పార్టీ యెంజాయ్‌చేస్తూ, ఒక్కొక్కటే చదువుతున్నాడు. దగ్గుజలుబూ. రుమాలాతో కళ్లుతుడుచు కుం టున్నాడు తలనొక్కుకుంటున్నాడు.

యేమిటోయ్ అశోక్! బాధా? శోకిస్తున్నావా? ఐస్పెష లిస్టును కన్సల్ట్ చేయరాదూ?

తలెత్తిచూశాడు అశోక్,

రచనలేమో కొల్లలు పోటీకి వేలల్లోనేవస్తున్నాయండీ. అందరం తలాకాసిని పంచుకున్నా, నావంతు నేను చదివి

సెలెక్ట్ చేసేప్పటికి తలపగిలిపోతూ వుంటుంది. కళ్లుమంటా. కొంతమంది రైటింగ్ క్లియర్‌గా వుండదు.

పెళ్లికాలేదూయింకానీకూ? వెర్రివాడిలాగున్నావే?

మీరు పెళ్లికూడా పెట్టండినాకు ముందు చెల్లెళ్లకి కావాలి వారినింట్లో నించి చౌకగావంపే మార్గం చూడమని తల్లిగారి రొద. చెల్లెళ్లేమో వాళ్లక్కావవల్సిన పనులు నేర్పుగా నాచేత చేయించుకుంటూవుంటారు. ఇంక పైనించివచ్చి నామె అవస రాలూ చూడాలా టైమేదీ?

అన్ని బాధ్యతలా? అనిసానుభూతి చూపారు.

తెలుగుతో యెమ్మే పాసైన అమ్మాయిని, గవర్న మెంట్ జాబ్ చేసున్న అమ్మాయి, కట్నమీయక్కర్లేదని చెల్లించి పెళ్లాడేయి. కథలు చదివి సెలెక్టు చేయమని పురమాయించు పెద్ద పెద్ద పండితులే పెళ్లాలచేత పేపర్లుదిద్దిస్తారు. అని నవ్వుతూ వీపు మీదరాచారు రావుగారు.

ఆరెండూ చేయటానికి నాకు తగినంత ధైర్యంలేదండీ. మరో సలహాయివ్వండి చదువుతూనే అన్నాడు.

నీకింకా అనుభవంరాలేదే అశోక్! చిన్నపిల్లాడిలాగా మాట్లాడుతున్నావు. నాకిక్కడ యువకులు అర్థంగారు. అంత లోనే విసుగు జెందిన రావుగార్ని చూసి అశోక్ తెల్లమొహం వేశాడు.

వుద్యోగం నిన్ను వెతుక్కుంటూ వస్తుందా? విక్రమశర భయ్ యేమన్నాడో చదవలేదు? అని నవ్వారు.

'రాదండి. అంటుండగానే అర్థమైంది అశోక్‌కి.

చిత్రమేనండీ? ఇదీ అంతే నంటారా? తనసెలెక్షన్ కోసం అదే ట్రై చేస్తుంది అంటున్నారా నమ్మనా?

నీయిష్టం సత్యమదే కళ్లుపాడుచేసుకోకు. పెద్ద కళ్లు బాగున్నాయి. అని నవ్వారు.

థాంక్స్ విలువైన సంగతి చెప్పారు. అంటూ, రచన లన్నీ రుమాలాలో మూటగట్టి లేచాడు అశోక్

మీ వుత్తరంకోసం యెదురు చూస్తా అని నవ్వివెళ్ళిపోయి జనంలో కలిసి పోయాడు.

సావనీర్ విడుదలచెసే టైమ్‌వచ్చింది. యువకులు వచ్చి కుటుంబంగార్ని లేవదీసి తీసికెళ్లారు, స్టేజీయెక్కిం చారు పూలదండ వేశారు, ఫ్లాష్‌బల్బ్స్ వెలిగాయి. పత్రికను గురించి రిపొర్ట్‌చదివాడో యువకుడు రావుగారు కుర్చీలో కూచుని వింటున్నారు.

రెండోవేపు మైక్‌నించి మాటలు వినవచ్చినై.

వయస్సును బట్టీ శ్రీ కుటుంబంగారు మాకంటె పెద్దలు గనక మేమంతా వారికి నమస్కారం చెపుతున్నాము. అని నమస్కారంచేస్తూంం వుగా రివంక చూశాడు.

కానీ అన్నట్టు తలూపాడాయన.

మానసికంగా వారుమాలో ఒకరు. ఇంకాచెప్పాలంటే మమ్మల్ని తమకుంటుంబ సభ్యులనుగా చూచారు. ఆవకతవ కలు సరిదిద్దారు. ధైర్యోత్సాహాలిచ్చారు. చేయూతయిచ్చారు. ఇక్కడికివచ్చినసభికులంతా మీపత్రికను అభిమానించి ఆగి

పోకుండా చూశారు. కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాము. మీకు విసుగెత్తకుండా ముగించే ముందు, ఒక్కముక్క చెప్పివిర మిస్తాను. శ్రీకుటుంబరావుగారి ఆదరాభిమానాలకు కృతజ్ఞతగా వారిని మాపత్రికకు ముఖ్యసంపాదకులుగా నియమించుకుంటు న్నాము సమస్కారం అని దిగిపోయాడు.

ఇవతలిమైక్‌నించి వినవచ్చింది.

"తరువాతి కార్యక్రమం ఆరంభమవుతుంది.

హాలంతా చప్పట్లతో నిండిపోయింది. ముఖ్యసంపాదకు లు నవ్వుతూ దండచేతితో పట్టుకుని స్టేజీదిగారు.

కళకోసం జీవితాన్నర్పించిన గొప్పతారకు సన్మానం జరిగింది. ఆమె విరాళమిస్తూ చెక్ అందించింది.

కవిసామ్రాట్టుకు, నటసామ్రాట్టుకూ పుష్పాభిషేకం చేశారు సన్మానించారు. వారు దీవించి దిగిపోయారు.

విచిత్రాభినయం, వెంట్రిలాక్విజమ్, కథక్ నృత్యం జపాన్ కుస్తీ, క్యూబా నృత్యం, త్వరగాముగించారు దేశ సమైక్యతను చూపే యేకాంకిక అయిపోయింది, వీణావాదనం, వేణుగానం అయిపోయాయి.

అభివృద్ధిలోకి వస్తున్న ఒక నర్తకి అష్టలక్ష్మీ వైభవం అని భరతనాట్యపద్ధతిలో చేసి రంజింప జేసింది.

మరొక యువకుడు "దేశమును ప్రేమించుమన్నా మంచి యన్నది పెంచుమన్నా" అనిపాడుతూ జానపద నృత్యంచేశాడు.

జాతీయగీతం పాడారందరూ.

5

'కుటుంబీ! మరీ నల్లపూసైనావు. ఫోన్ చేశాను. 'ఇంట్లో లేరు. మెసేజ్ వున్నదా? అని ప్రశ్న. పోనీ అని వుత్తరం పడేశాను. తిరిగి వచ్చింది. నువ్వు చేస్తున్న ఘన కార్యమేమిటో విశదీకరిస్తే, నేనుగూడా కాలాన్ని వృధా చేసుకోను. ఒంటరితనం దుర్భరమవుతున్నది మేనమామ తంటయ్యగారు ఆసీనులౌతూ అడిగారు.

రావుగారు, నువ్వు వెన్నెలలు కురిపించారు.

అయ్యా! పత్రిక నడిపిస్తున్నాను. ఘనకార్యమే మరి. స్థాపకులూ, సంపాదకులూ, కమిటీవారూ, పబ్లిషర్సూ వున్నారు చూశారూ. వారంతా బాల్యం వదలని వారల్లే మాట్లాడతారు పితూరీలు లేవదీస్తారు. అలాగే ప్రవర్తిస్తారు. పిల్లలు మారాము చేస్తూ, యేదో కావాలని అడుగుతారు. అలాగే వీరూ వచ్చి, నా వోరిమికీ, సమర్థతకీ పరీక్ష పెడుతూ వుంటారు. పత్రిక అన్న తరువాత, ఒడిదుడుకులూ, లాభనష్టాలూ, పోటీ దూషణా వుంటాయన్న గ్రహింపు రాలేదింకా వారికి. నన్ను యెప్పుడు విడుదల చేస్తారా అని చూస్తున్నా. గట్టి నమ్మకంతోనే పట్టారునమ్మ

((((*))))